# సంతాప చమత్కారము

("తమకు వైద్యం చేసేవైద్యుడు చనిపోతే సభలో విశ్వ వాథవారు సంతాపం యెలా తెలియజేస్తారు" అనే వూహతో—)

ఈతని నేను ముప్పది యేండ్లకు పైగా నెరుగుదును. అంతకు బూర్వ మెరుగనా యనిన, నేనెరుగను. కానీ యీతడు నన్నెరుగునట. మా పరిచయమొక విచిత్ర సంఘటనము. అది యొక వర్షాకాల మధ్యాహ్నము. కొద్దిపాటి వర్షము పడి వెలిసినది. ఈతడు చరకముజేతబట్టుకొని మా యింటికి వచ్చినాడు. నన్ను పరిచయము జేసికొనినాడు. పది నిముసములు మాటలాడితిమి. అతని మాటలలో వినయము, సాహిత్యాభిమానము, సంప్రదాయము లుట్టిపడినవి. తను వచ్చిన బనియేమని యడిగితిని. చరకము నందతనికి కొన్ని శ్లోకము లర్థము గాలేదట. వానిని దెలుపమని యడిగినాడు. నేను సరే యంటిని. ఈ విధముగా మా యింటికి వచ్చుచు, బోవుచునుండెడివాడు. ఈతడాంగ్లేయ వైద్యమునందేగాక, భారతీయాయుర్వేద వైద్యమునందును, చీనా దేశపు సూదిపోట్ల వైద్యము:నందును మంచి పరిశ్రమ జేసినాడు.

మా పొరుగున నొకాయనకు సంతతి లేదు. చాల కాలమునకు నాయన భార్య గర్భిణి యైనది. కాని యామె బలహీనురాలగుట జేత, నామెకు గర్భము నిలుచునో లేదో యని సంశయపడుచుండెడివాడు. నేనాయనకు నీతనిగూర్చి జెప్పితిని. ఆయన తన భార్యను తీసుకువచ్చి, యితనికి జూపించి పరీక్షింపించెను. ఇతడాయనకు తగు ధైర్యము జెప్పి యామెకు "కాంత వల్లభ రస" మనెడి యోషధి నిచ్చెను. ఆ యోషధి వలన యామె గర్భము బలపడి తొమ్మిది నెలల తరువాత యొక మగ శిశువును ప్రసవించెను. అట్లు నామెకు సుఖప్రసవమగుటకు నీతడే హేతువు. ఈతడు హేతువనగా నీతడిచ్చిన 'కాంత వల్లభ రస' మని యర్థముగాని దురర్థము జేసి కొనరాదు.

"సేవితం మధునాయుక్తం విషా్కర్తేన
సమన్వితమ్
పాండురోగ క్షయం గుల్మం గ్రహణీ
రోగనాశనమ్"

అనునది ఈ యోషధి యొక్క లక్షణం.

లోకము నందు మనుష్యలు దమ దమ వృత్తుల యందెంతటి వారయినను, లోకాతీతమగు నొకానొక శక్తికి దలవంచక దప్పదు. అట్లు దప్పించుకొన దలచినను సాధ్య పడదు. అట్టివానిలో మొదటిది మరణము.అసలు మరణమనగా నేమి? అది యెట్లు గలుగును? అసలేల గలుగవలెను? ఈ ప్రశ్నలకు మన భారతీయ వేదశాస్త్రము లందు చక్కని సమాధానము లున్నవి. పాంచ భౌతిక కాయస్థమయిన యాత్మ, దేహము నుండి వినిర్గతమగుట యొక యపూర్వ పరిణామము. అది సృష్ట్యాది నుండియు కాలపురుషుడు జేయుచున్న చమత్కారము. అయ్యదియే మరణము. దీనికి దుఃఖించవలసిన బనిలేదు. సానుభూతుల యవసర మంతకంటెను లేదు. ఈ మహా విశ్వములో....

(ఈ విధంగా సాగుతుంది)

-జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు

లేదు. ఒక్కొక్కరిది ఒక్కొక్క ఒంటరితనం. ముగ్గురూ కలిసినప్పుడు, వారిది ఒక ప్రత్యేకమైన సంయుక్తమైన ఒంటరితనం. ఎవరి ఒంటరితనాన్ని వారు మరిచిపోయేవారు.

పంతులు రాకపోవడంవల్ల నాయుడికీ, సాహెబ్‌కీ కూడా ఏమీ తోచలేదు. వాళ్ళిద్దరికీ మధ్య పంతులు కూచునే జాగా ఖాళీగా ఉంది. రోజూ వీళ్ళని చూస్తూ, పేవ్‌మెంటు మీద నడిచేవాళ్ళు ఇవ్వాళ వీళ్ళిద్దరి మధ్య ఏర్పడిన ఖాళీని గమనించకపోలేదు.

"చీకటి పడవస్తోంది. ఇంకా పంతులు రాలేదు. ఏంచేతనంటారు?" అని నాయుణ్ణి ప్రశ్నించాడు సాహెబ్ నాయుడు మాత్రం ఏం చెప్పగలడు?

"ఏమైనా జబ్బు చేసిందేమో!" అని అన బోయాడు కాని, అంత మాట అనడానికి అతడికి మనస్సు ఒప్పలేదు.

"ఏమో సార్, ఆశ్చర్యంగా వుంది" అనేసి వూరుకున్నాడు.

ఇంతలో నలుగురు కుర్రాళ్ళు ఆ సమీపంలోకి వచ్చారు. వాళ్ళు కొంచెం అల్లరి బాపతు. అవతలివాళ్ళ మనస్సు ఎలా వుంటుందో, ఏం బాధ పడుతుందో ఆలోచించకుండా, ఎవరినిబడితే వారిని, తమకు ఏ మాట తోస్తే ఆ మాట అనే సేరకం.వాళ్ళు రోజూ, ఈ ముగ్గురు మిత్రుల్ని చూస్తూనే వున్నారు. కాని, కట్టుగా కూచునే ఆ ముగ్గురిని ఏమీ అనలేక పోయేవారు.ఇవ్వాళ వీరిలో ఒకరు తక్కువ అయేసరికి, వాళ్ళకి



